
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 7 -05-2025 పేజీ :-20

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, మే 06 : (ప్రజాజ్యోతి) :** నూతనంగా ఎన్నుకోబడిన పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా కమిటీ సభ్యులు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. బ్లాక్ వన్ మహిళా అధ్యక్షురాలుగా సురేఖ రెడ్డి, పరిగి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రజిత రాజపుల్లారెడ్డి, పరిగి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రజిత రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తమకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారినకి ఎమ్మెల్యే సూచించారు.



# ఘనంగా గోనమ్మ జాతర

**బషీరాబాద్ మే 07 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో అడవి ప్రాంతంలో వెలసిన గోనమ్మ జాతర వాల్య నాయక్ తండ, జముల నాయక్ తండ చుట్టుపక్కల ఉన్నతాండాలు గ్రామాలు కలిసి భారీగా బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామర్ చెడ్ గ్రామ పెద్దలు, యువకులు,వాల్యా నాయక్ తాండ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కట్టుబాటుతో పని చేస్తుంది

**గద్వాల మే 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** శ్రీ జోగులాంబ అమ్మవారి మహిమతో తెలంగాణలో ప్రజల సమస్యలు పరిష్కారమై,వారు సుఖసంతోషాలతో జీవించేందుకు ప్రభుత్వానికి శక్తి,సామర్థ్యం కలగాలని ప్రార్థించినట్లు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం సాయత్రం కుటుంబ సమేతంగా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గారికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్బంగా విఘ్నేశ్వర అభిషేకం కూడా నిర్వహించారు.అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,జోగులాంబ అమ్మవారిని ప్రార్థించి,ప్రజలకు సేవ చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించి,వర్షాలు పడాలని కోరుకుంటూ,ప్రజల సమస్యలను పరిష్కరించి,వారు సంతోషంగా ఉండేలా ప్రభుత్వానికి శక్తి ఇవ్వాలని ప్రార్థించినట్లు స్పీకర్ తెలిపారు.ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు.ఆలంపూర్ దేవాలయ అభివృద్ధి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి,నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని అన్నారు.అంతకు ముందు హరిత హొటల్‌లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందజేసి,తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి స్వాగతం పలికారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, దేవాలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,ఆర్డిఓ రామచందర్,ఈ.ఓ పురేందర్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగదేవపూర్ లో వర్ధిల్లిన ప్రాచీన ఇనుప పరిశ్రమ

**- ఆధారాలు గా నిలుస్తున్న ఇనుప చిట్టెపు రాళ్లు, మమ్మాయి దేవత ఆరాధన**

**- కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధన లో వెల్లడి**

2లో





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**రాయపోల్ మే 6 ప్రజా జ్యోతి.:** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో వరం లాంటిదని రాయపోల్ మాజీ వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ అబ్బాస్ కు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు రూ.70వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకుని మళ్ళీ వాటిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దరఖాస్తు చేసుకొని పేదలు ఆర్థికలబ్ది పొందాలని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని. ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో నిరుపేదలు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీ రఘునందన్ రావు పేదల పక్షాన ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద లక్ష్మణ్. రెడ్డబోయిన కిషన్. చంద్రారెడ్డి. వంజరి చంద్రం. రెడ్డబోయిన బాలరాజు. నరసింహ చారి. సిలివేరు మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి బిజెపి అధ్యక్షుడిగా చిక్కుడు చంద్రం ముదిరాజ్


**తొగుట: మే 06(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా తొగుట మండల బిజెపి అధ్యక్షుడిగా రెండవసారి చిక్కుడు చంద్రం ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా చిక్కుడు చంద్రం ముదిరాజ్ మాట్లాడుతూ బిజెపి తొగుట మండల అధ్యక్షుడిగా నాకు రెండవసారి అవకాశం రావడానికి సహకరించిన ఎంపీ రఘునందన్ రావుకు, ఎంపీ ఈటెల రాజేందర్ కు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కు, బిజెపి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తొగుట మండలంలో గ్రామ గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ బిజెపి నాయకత్వం అడుగుజాడల్లో ముందుకు సాగుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం కోసం నా వంతు శక్తి మేరకు పనిచేస్తానని అన్నారు. ప్రజా సంక్షేమ పాలన బిజెపికే సాధ్యమని అన్నారు.ం

## ఉజలంపాడ్ లో ట్రాక్టర్ ట్రాలీ దొంగలించిన దుండగులు: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ మే 06(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామ శివారులోని రూప్ల నాయక్ తండాకు చెందిన జాదవ్ పార్లల్ కు చెందిన ట్రాక్టర్ ట్రాలీని శనివారం సాయంత్రం 7గం" జొన్న చేనులో ట్రాలీనీ పెట్టి ఇంటికి వెళ్లి తిరిగి అదే రాత్రి 9 గంటలకు చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ ట్రాలీనీ దొంగలించ బడిందని చుట్టూ పక్కల వెతికినా దొరక లేదని దీని పై సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చెయ్యడం జరిగింది. ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసి సీసీ పుటేజిని పరిశీలించి సీసీ పుటేజి ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఎవరైన ట్రాక్టర్ ట్రాలీని గుర్తు పట్టిన, కనిపించిన వెంటనే సిర్గాపూర్ పోలీసు వారికి తెలియజేయ్యాలనీ ఎస్సై వెంకట్ రెడ్డి కోరారు.

# జగదేవపూర్ లో వర్ధిల్లిన ప్రాచీన ఇనుప పరిశ్రమ

**జగదేవపూర్, మే 06(ప్రజాజ్యోతి) :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్, మండల కేంద్రంలో అనాదిగా లోహ పరిశ్రమ వర్ధిల్లిందని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్, సభ్యులు మచ్చ ప్రణయ్ కుమార్ లు తెలిపారు. జగదేవపూర్ పట్టణంలో కొలిమిగడ్డ గా పిలువబడే ప్రాంతంలో భారీగా ఇనుప చిట్టెపు రాళ్లు పోగు పడ్డాయని, 6 అడుగుల ఎత్తు మేరకు నల్లని బూడిద పేరుకుని ఉందని, విశాల ప్రాంతంలో ఈ పరిశ్రమ వర్ధిల్లిందని , ఇనుప పనిముట్లు, వస్తువులు, ఆయుధాలు తయారు చేసి ఉండవచ్చు అని వారన్నారు. స్థానిక మల్లన్న గుడిలో ,పూజలందుకుంటున్న దేవత శిల్పం మమ్మాయి దేవత అని, ఆ దేవత ఆరాధన పంచానాం కులాలు గా పిలువబడే విశ్వబ్రాహ్మణుల ఆరాధనా దేవత గా చెప్పారు.లోహ పరిశ్రమ కేంద్రంగా ,మమ్మాయి ఆరాధన చేసి ఉండొచ్చుని ,ఆ శిల్పం 17 వ శతాబ్దం నాటిదని, తర్వాత కాలంలో మల్లన్న గుడిలోకి చేర్చబడింది అని వారన్నారు. +సిద్దిపేట జిల్లా జగదేవపూర్ గ్రామములో మల్లన్నగుడిగా పిలువబడుతున్న మధ్యయుగాలనాటి త్రికూటాలయముంది. ఇందులో ప్రధానదైవం మల్లన్న. ఖండేలరాయుడని పిలుచుకునే మల్లన్నదేవర కిరుపక్కల బలిజమేడమ్మ, గొల్లకేతమ్మలతో పరివేష్టితుడై ఈగుడిలో వెలిసాడు. మల్లన్న పాదాల కింద మణి మల్లాసురుల శిరస్సులు కనిపిస్తున్నాయి. గర్భగుడిలో మల్లన్నతో పాటు శివలింగం ప్రతిష్టించి వుండడం ప్రత్యేకం. గణపతి శిల్పం కూడా ఉన్నది. ఈ త్రికూటాలయంలోని ఒక గుడిలో కాకతీయశైలి వీరభద్రశిల్పమున్నది పర(వెనక)హస్తాలలో ఢమరుకం, త్రిశూలాలు, నిజ(ముందరి) హస్తాలలో ఖడ్గం, డాలులతో ద్విభంగిమలో, ఎత్తైన పావుకోళ్ళతో . చతుర్భుజుడైన వీరభద్రుని



స్థానకమూర్తి అగుపిస్తున్నది. మరొక గుడిలో గణపతి లలాటబింబంగా వున్న గర్భగుడిలో అమ్మదేవత విగ్రహమున్నది. ఈ శిల్పంలో దేవత చతుర్భుజి. పరహస్తాలలో త్రిశూలం, ఢమరుకాలు, నిజహస్తాలలో (విరిగివున్నాయి) కుడిచేతిలో కత్తి(పిడి)ఆనవాలున్నది. ఎడమచేతిలో రక్తపాత్ర వుండాలి. దేవత లలితాసనంలో కూర్చునివున్నది. ఆమె అధిష్టానపీఠం మీద మూడుతలలున్నాయి. వాటి కింద ఒంటె వాహనం, పనిముట్టుతో విశ్వకర్మ(పంచాననంలో ఒకరు) అర్చకుడుగా కనిపిస్తున్నాడు. ఈ శిల్పం మమ్మాయి దేవతది. శిల్పశైలినిబట్టి ఈ విగ్రహం 17,18వ శతాబ్దాల నాటిది. ఈ ప్రాంతంలో ఇనుము పరిశ్రమ ఉన్నదనడానికి గుర్తు మమ్మాయి ఆరాధన. విశ్వకర్మల దేవత మమ్మాయి. కమ్మరులు ప్రతిష్టించుకున్న దేవత అయివుంటుంది. త్రికూటాలయంలోని మంటపస్తంభాలు అశ్వపాదాలు, చతురస్రాలు, అష్టముఖఫలకాలు, పోదికలనుబట్టి ఇవి 17,18వ శతాబ్దాలనాటివేననిపిస్తున్నది. మూడు గుడుల లోకప్పులలో కనిపిస్తున్న భువనశిల్పాలలో షట్కోణయ ంత్రగర్భంలో అష్టదళపద్మం చెక్కివున్నాయి.



# కోహెడలో గాలివాన బీభత్సం

**-సీయోను ప్రార్థన మందిరానికి రూ.6 లక్షల నష్టం**


**ప్రభుత్వ సహాయం కోరుతున్న పాస్టర్ మత్తయి**

**కోహెడ, మే 06,(ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలోని సోమవారం రాత్రి సంభవించిన తీవ్రమైన గాలివాన బీభత్సం వల్ల సీయోను ప్రార్థన మందిరం చర్చ్ తీవ్రంగా దెబ్బతింది. ఒక్కసారిగా ఉధృతమైన గాలులు కప్పు రేకులను ఎగురవేసేయగా, వెంటనే వర్షం నీరు ప్రార్థన మందిరంలోకి ప్రవహించి, అక్కడున్న విద్యుత్ పరికరాలు, సంగీత పరికరాలు, పుస్తకాలు పూర్తిగా పాడయ్యాయి.ఈ ప్రార్థన మందిరంలో ఆదివారానికొసారి సుమారు 200 మందికి పైగా క్రైస్తవ భక్తులు ప్రార్థనలు నిర్వహిస్తారని పాస్టర్ మత్తయి తెలిపారు. ఈ ప్రమాదంలో రూ.6 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని, రేకులు, ఆమ్ప్లిఫైయర్, మైక్ సెట్, మిక్సర్, పియానో కీబోర్డ్, ఫ్యాన్లు తదితర పరికరాలు పూర్తిగా వినియోగానికి పనికిరానివిగా మారాయని వివరించారు.ఈ విపత్కర పరిస్థితిలో ప్రభుత్వం నుండి తక్షణ సహాయం అవసరం అని చర్చి సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని చర్చి పునరుద్ధరణకు మద్దతుగా నిలవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులకు ముందు జాగ్రత్తగా చర్చి ప్రాంగణానికి రక్షణ ఏర్పాట్లు చేయాలన్నదే




సభ్యుల అభిప్రాయం.ఇక స్థానిక తహశీల్దార్ సురేఖ అందుబాటులో లేకపోవడంతో, చర్చి సభ్యులు డిప్యూటీ తహశీల్దార్ దేవేంద్ర కి పాస్టర్ మత్తయి నేతృత్వంలో వినతిపత్రాన్ని సమర్పించారు. సంఘటన స్థలానికి అధికారులు విచ్చేసి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.ఇది కేవలం మాకు ఆస్తినష్టం కాదు, ఇది మాకు ఆధ్యాత్మికంగా ఎదురైన దెబ్బ. ప్రార్థనలే మా బలం. ప్రభుత్వ సాయంతో మేము మళ్లీ బలంగా నిలబడతామన్న ఆశతో ఉన్నాం" అని పాస్టర్ మత్తయి కన్నీటి గళంతో తెలిపారు.





## ఫార్మా రైతులతో ఆర్డిఓ అనంతరెడ్డి సమావేశం

**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** ఫార్మా భూ బాధిత రైతులతో ఆర్డిఓ అనంతరెడ్డి మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అయ్యప్పతో కలిసి సమావేశం నిర్వహించారు. రైతులు తమ భూములకు పూర్తిస్థాయిలో పరిహారం అందలేదని పరిహారం ఇంకెప్పుడూ అందుతుందని ఆయా రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో రైతులతో మాట్లాడారు. ఫార్మాసిటీ భూ బాధిత భూముల్లో బాగంగా 94 సర్వేనెంబర్ లో పిఓటి భూములకు ఇంతవరకు భూములకు పరిహారం అందని రైతుల భూములకు త్వరలోనే ఫెన్సింగ్ వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఫెన్సింగ్ పనులను రైతులెవ్వరు అడ్డుకోకూడదని రైతులకు సూచించారు. పరిహారం అందని భూములకి త్వరలోనే పరిహారం అందేలా చర్యలు చేపడతామని సూచించారు. పిఓటి భూముల విషయమై ఈనెల చివరిలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషిచేసి పూర్తిస్థాయిలో పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పరిహారం విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్ మే 6(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ న్ టి యూ సి మరియు న్ స్ యూ ఐ నాయకులు, మరియు కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.




# అధునాతన డయాగ్నస్టిక్ సేవలే లక్ష్యంగా అపోలో ఆసుపత్రి

**శేరిలింగంపల్లి,మే 06 (ప్రజాజ్యోతి):** అపోలో క్రెడిల్ %ఽ% చిల్డ్రన్స్ హాస్పిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆధునిక డయాగ్నస్టిక్ సేవలందించే అపోలో వన్ ఆధ్వర్యంలో బెంగుళూరులోని ఎలక్ట్రానిక్ సిటీలో ఏర్పాటు చేసిన అపోలో క్రెడిల్ %ఽ% చిల్డ్రన్స్ హాస్పిటల్, అపోలో వన్ హాస్పిటల్‌ను అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ప్రకాశ్ పదుకొణే, ప్రముఖ కన్నడ నటి సప్తమి గౌడ విచ్చేశారు. జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత, గాయకుడు రాహుల్ దేశ్‌పాండే వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగీతా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమన్నారు. తద్వారా కీలకమైన సమయాలలో ఉత్తమ వైద్య సేవలు అందేలా చేయనున్నామని చెప్పారు. అపోలో క్రెడిల్ కు బెంగళూరులో ఇది 7వ కేంద్రం, దేశవ్యాప్తంగా 19వ కేంద్రం అన్నారు. ఇది 50 పడకలతో కూడిన హాస్పిటల్ అన్నారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. ఈ ఆధునిక కేంద్రంలో లగ్జరీ ప్రసవ సదుపాయాలు, గైనకాలజీ, ఫీటల్ మెడిసిన్, లెవెల్ ఐఐఐ ఎన్ఐసీయూ, ఈ-ఎన్ఐసీయూ, పీఐసీయూ, అధునాతన శస్త్రచికిత్సా సేవలు, మాతృ శిశు అత్యవసర చికిత్స కేంద్రం, హై-రిస్క్ గర్భధారణల కోసం 24/7 రక్త నిల్వ కేంద్రం ఉన్నాయని



తెలిపారు. పిల్లల కోసం జనరల్ పీడియాట్రిక్స్‌తో పాటు శస్త్రచికిత్స, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ వంటి సేవలు కూడా అందుబాటులో కలవన్నారు. మాతృ ఆరోగ్య సేవలతో పాటు మహిళలకు నాన్ హెల్త్ చెక్ అప్ ప్యాకేజీలు కూడా ఉన్నాయన్నారు. అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ కోసం ఒక మధురమైన లాలిపాటను భారతీయ శాస్త్రీయ సంగీత గాయకుడు రాహుల్ దేశ్‌పాండే స్వరపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లాలిపాటను స్వరపరచడం ఎంతో భావోద్వేగాన్నిచ్చిందన్నారు. ఒక తల్లి, శిశువు మధ్య మొదటి ప్రేమ భాషగా ఈ మృదువైన మెలోడీ రూపుదిద్దుకోవడం గర్వంగా ఉందన్నారు. కొత్తగా తల్లిదండ్రులైన కుటుంబాలకు శాంతి, ఆనందం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## డాబర్ నుంచి రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్

**హైదరాబాద్, మే 06 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలోని ప్రముఖ నేచురల్ హెల్త్ అండ్ ఆయుర్వేద కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ నుండి భారతదేశం యొక్క ఇష్టమైన ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ రియల్, రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్ ప్రవేశపెట్టినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్, మార్కెటింగ్ జివిం ఫుడ్స్ మోనిషా ప్రషర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సీజన్లో అదనపు చక్కెర లేకుండా తయారైన రుచికరమైన, రిఫ్రెషింగ్ పండ్ల రసాల శ్రేణి అన్నారు.

Real® Fruit Power activ

## పెరిగిన రెమెడియం లైఫ్ కేర్ రైట్స్ ఇష్యూ వృద్ధి రేటు

**హైదరాబాద్, మే 06 (ప్రజా జ్యోతి) :** ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు ముడి పదార్థాల సరఫరా ట్రేడింగ్, పంపిణీలో ప్రత్యేకత కలిగి ఉన్న రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ కంపెనీ వృద్ధి పుంజుకుందని రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ రైట్ ఇష్యూకు ఇన్వెస్టర్లు, షేర్ హోల్డర్ల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రెండో రోజు ముగిసేనాటికి 26.03 శాతం సబ్ స్క్రిప్షన్ లభించిందని తెలిపారు.

REMEDIUM LIFECARE

# కొలను హనుమంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బైక్ ర్యాలీ

### పేదల అభివృద్ధే లక్ష్యం అంటూ కాంగ్రెస్ నేతల వెల్లడి

**కుత్బుల్లాపూర్ మే 6(ప్రజా జ్యోతి):** పేద ప్రజల అభివృద్ధి ఆశాజ్యోతి కొలను హనుమంత్ రెడ్డి ఓబీసీ మైనార్టీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వర్గం కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ ఎమ్మెల్యే కోలన్ హనుమంత రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రోడా మేస్త్రి నగర్ లో రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ జాంగిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం తపించే వ్యక్తి కొలనుహనుమంత్ రెడ్డి అని అన్నారు పేద ప్రజల అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని హనుమంత రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి సాధిస్తారని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళుతున్న హనుమంత్ రెడ్డి బైక్ ర్యాలీగా వెళ్లి అభినందించారు బడుగు బలహీన వర్గాలు అందరూ రేవంత్ రెడ్డి నాయకత్వను బలపడుతూ



ముందుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ఓబీసీ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్ రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాల రాజు కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి అజయ్ సల్మాన్ అక్బర్ సేన్ మైనార్టీలు బీసీలు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు



# సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన బ్రాండ్ ప్రచారం ఆవిష్కరణ

**హైదరాబాద్, మే 06 (ప్రజా జ్యోతి) :** సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ తాజా బ్రాండ్ ప్రచారణ 'ఫాంటసీ జరూరీ హై'ని ప్రారంభించినట్లు ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీనిలో అత్యంత కీలకంగా ఒక ఉత్తేజకరమైన హిందీ కవిత ఉందని, దీనిని సినిమా రూపంలో అనువదించారని చెప్పారు. జాతీయ అవార్డు గెలుచుకున్న గేయ రచయిత నేపథ్య గాయకుడు స్వానంద్ కిర్ కిరే రాయగా, బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ పఠించిన ఈ కవిత శ్రోతలను రోజువారీ జీవితంలోని దినచర్య నుండి ఫాంటసీ యొక్క అపరిమిత అవకాశాలకు విచిత్రమైన , ప్రతిబింబించే ప్రయాణంలో తీసుకెళుతుందన్నారు. బ్రాండ్ యొక్క ప్రతిపాదన 'హర్ దిల్ కీ ఫాంటసీ'కి అనుగుణంగా సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ, ప్రజలు ఊహించే, తప్పించుకునే, వ్యక్తీకరించే అనంతమైన మార్గాలను పెద్ద, చిన్న క్షణాలతో వేడుక జరుపుకుంటూనే ఉందన్నారు. ట్రాఫిక్ జామ్‌ల నుండి గ్రహాంతర యుద్ధాల వరకు, ఆఫీసు దినచర్యల నుండి అద్భుత కథల పరివర్తనల వరకు, ఈ చిత్రం ఊహ యొక్క లెక్కలేనన్ని అవతారాలను ఒడిసి పడుతుందన్నారు.

# శ్రమశక్తి పురస్కారం-2025ను అందుకున్న గోదా మల్లేష్ గౌడ్

- ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మల్లేష్ గౌడ్

**హైదరాబాద్, మే 06 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్టియుసి, ఆటో విభాగంలో గత 20 ఏళ్లుగా చేస్తున్న సేవలకు ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కర్యదర్శి గోదా మల్లేష్ గౌడ్ శ్రమశక్తి పురస్కారం-25ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టియుసిలో వివిధ హోదాల్లో 20 ఏళ్లు ఆటోడ్రైవర్లకు సేవలందిస్తూ కర్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న తనను కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఈ పురస్కారం తనకు మరింత భాద్యతను పెంచిందని రాబోయే రోజుల్లో యూనియన్ పటిష్టతకు, కార్మికుల హక్కుల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనను గుర్తించి ఈవార్డుకు ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ, సిఎం కేంవత్ రెడ్డి, ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

**మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్**

**చిల్కూర్ గ్రామ శివారులో ప్రభుత్వ శిఖం భూమి సర్వే నెం 457 లో అక్రమ షెడ్ కూల్చివేత.**

**అక్రమంగా వేసిన దారిని బంద్ చేసిన రెవెన్యూ అధికారులులి**

**అజీజ్ నగర్ గ్రామశివారులో ప్రభుత్వ భూమి సర్వే నెం 49 లో రెండు గదుల కూల్చివేత**

**మొయినాబాద్ మే 06 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ : మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న కబ్జాలకు మొయినాబాద్ రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు గిర్దవర్ రోజా మరియు అదనపు గిర్దవర్ రాజేష్ నేతృత్వంలో రెండు బృందాలు స్థానిక పోలీసుల సహకారంతో కూల్చివేతలు చేపట్టాయి.ఉదయం చిల్కూర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ శిఖం భూమి సర్వే నెం 457 లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డును కూల్చివేసిన అధికారులు, ఒక ప్రైవేట్ ఫామ్ హౌస్ కి వేసిన రోడ్ ను జేసీబీ తో త్రవ్వి క్లోస్ చేసారు. ఈ కార్యక్రమంలో అర్ఐ రోజా,రెవిన్యూ సిబ్బంది బాలకృష్ణ, ఎల్లయ్య, వాటర్ వర్క్స్ సిబ్బంది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మధ్యాహ్నం అదనపు గిర్దవర్ రాజేష్ నేతృత్వంలో అజీజ్ నగర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెం. 49 సుమారు ఎకరం భూమిలో నిర్మిస్తున్న రెండు గదులను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ఈ



కార్యక్రమంలో అదనపు గిర్దవర్ రాజేష్ తో పాటు రెవెన్యూ సిబ్బంది భాస్కర్ తదితరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరించారు.

# పునీత్ ను అభినందించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల జేబీఎం చిల్డ్రన్స్ క్యాంప్-2025" తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పిల్లల ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి గెలుపొందిన పునీత్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు- స్ఫూర్తి మీద అవగాహన కల్పిస్తూ అలాగే ఎప్పటికప్పుడు 'తిత్లి యూనిట్లను' ఏర్పాటు చేస్తూ పిల్లల లక్ష్యాలను సరదాగా, ఆహ్లాదకరంగా చేరుకోవడంలో సహాయపడుతూ ఉంటుందని, అలాగే ఈ కార్యక్రమంలో తితిలి యూనిట్ పిల్లలు రమేష్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ యాదవ్ పిల్లలను బాగా ప్రోత్సహిస్తూ, వారికి మార్గ నిర్దేశం చేస్తూ, మంచి అలవాట్లను అలవాటు చేసుకుని భవిష్యత్తులో పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న మిస్ ఇండియా, మిస్ మెక్సికో

**మిస్ ఇండియా నందిని గుప్త,మిస్ మెక్సికో మెర్లీ లీ లకు ఘన స్వాగతం**

**తెలంగాణ సాంప్రదాయం డప్పు వాయిద్యాలు, భరతనాట్యం, మంగళ హారతులతో తెలంగాణ టూరిజం శాఖ ఏర్పాట్లు**



**రాజేంద్రనగర్, మే 06 (ప్రజా జ్యోతి)** ఈనెల 7వ తేదీ నుంచి హైదరాబాదులో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనందుకు మంగళవారం విస్ వరల్డ్ నందిని గుప్త ముంబై నుండి ఎయిర్ ఇండియా (%ూ×%-2625) విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకుంది, మిస్ మెక్సికో మెర్లీ లి ఢిల్లీ నుండి ఇండిగో (6%జు%-6282) విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో తెలంగాణ టూరిజం శాఖ ఏర్పాటు చేసిన ఏర్పాట్లతో మిస్ ఇండియా, మిక్స్ మెక్సికో లకు భారీ పోలీసు బందోబస్తు మధ్య డప్పు వాయిద్యాలు



భరతనాట్యంతో స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా మంగళహారతి బొట్టు పెట్టి పూలమాలతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక కార్లు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

# మైలార్దేవుపల్లి డివిజన్ 2 బిజెపి అధ్యక్షుడిగా వినయ్ రెడ్డి ఎన్నిక



**రాజేంద్రనగర్, మే 06 (ప్రజా జ్యోతి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ 2 అధ్యక్షుడిగా నియమిస్తూ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మైలార్దేవుపల్లి డివిజన్ 2 బిజెపి అధ్యక్షుడు వినయ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. డివిజన్లో బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. గతంలో ఏబీవీపీలో రెండు సంవత్సరాలు అసెంబ్లీ కన్వీనర్ గా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

# మైలార్దేవుపల్లి డివిజన్ 1 బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన పాండుకు శుభాకాంక్షలు తెలిపిన తోకల శ్రీ నివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, మే 06 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ 1 బిజెపి అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పాండు యాదవ్ మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని బిజెపి రాజన్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా డివిజన్ 1 అధ్యక్షుడిగా ఎన్నికైన పాండు యాదవ్ ను తోకల శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో సన్మానించి పూల బొకే అందజేసి అభినందించారు. రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతతో పార్టీకి పనిచేస్తూ ప్రజా సమస్యలకు అండగా ఉండే విధంగా క్రమశిక్షణతో పనిచేసి డివిజన్ ని ఆదర్శవంతమైన డివిజన్ గా పనిచేయాలని సూచించారు. బిజెపి పార్టీ అభివృద్ధి లక్ష్యంగా బూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి పనిచేసి డివిజన్లో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలు బిజెపి పార్టీకి ఎంతో కీలకమని ఆ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా అందరిని సమాయత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అడికె జనార్ధన్, భాస్కర్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, బొమ్మరాజు, నరసింహ, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, ప్రభుదాస్, రమేష్, శంకర్ రెడ్డి, రామారావు, సుభాష్, శివ, సంజయ్, సదానంద్, లోకేష్, విశాల్, రమేష్, ఉమాకాంత్, సతీష్, శంకర్, మల్లికార్జున్, నర్సింగ్, యాదగిరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం..

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్**

**సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి**

**ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె**




**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల ప్రతిఘటనకై ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ లను మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈచ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మెలేని పరిస్థితిలను ఈ కోడ్ ల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వం లోకి నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందుకే నాలుగు లేబర్ కోడ్ లను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమన్నారు. ఈపీఎస్, పిఎఫ్, ఈడి ఎల్ఐఎస్ లకు యజమానులు సకాలంలో చెల్లించలేదన్నారు. ఈపీఎఫ్వోకు తెలంగాణ రీజియన్ లో రూ.2800 ఓట్లు యజమాను లు బాకీ పడటం అన్యాయమని ప్రభుత్వ విద్య వైద్యం గ్రామీణ ఉపాధి హామీ ఐసిడిఎస్ పథకాలకు వార్షిక బడ్జెట్లో కోత పెట్టారని అన్నారు. వీటన్నిటి పర్యావసనాల నేపథ్యంలో మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండలంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు వై స్వప్న, బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, సిఐటియు మండల నాయకులు బి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజేశ్వర్ నాయక్**

**కొత్తపల్లిలో రైతులకు 'రైతు ముంగిట అవగాహన సదస్సు'**

యాచారం, మే 06 (ప్రజాజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో బాగంగా మంగళవారం కొత్తపల్లిలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాల్గొన్న శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. యూరియా ఎరువుల వాడకం వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలు, పురుగుమందుల వినియోగంపై అవగాహన కల్పించడమేకాకుండా, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు. నీటి ప్రామ ఖ్యత, నీటి వినియోగ సమర్ధత, వరి పంటలలో పంట వైవిధ్యీకరణ అవసరం, వాతావరణ పరిరక్షణకు మొక్కల నాటకం ఎలా ఉపకరిస్తుందన్న అంశాలపై రైతులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. పంట వైవిధ్యీకరణ, నీటి వినియోగ సామర్థ్యం మెరుగుపరచడం నీటి సంరక్షణకు ముఖ్యమైందని రైతులకు వివరించారు. అనేక అంశాల ద్వారా రైతులు విలువైన సమాచారాన్ని పొందినట్లు రైతులు తెలపడంతో పాటు కార్యక్రమ నిర్వాహనను రైతులు ప్రశంసించారు. కార్యక్రమంలో డా. రాజేశ్వర్ నాయిక్, డా. రామకృష్ణ బాబు, విద్యార్థులు వైష్ణవి పృథ్విరాజ్, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, ఏఈఓ రమేష్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# నర్కుడలో రోడ్డు ప్రమాదం

**బైకును ఢీకొన్న రెడీమిక్స్ లారీ, ఒకరు మృతి**

**రాజేంద్రనగర్, మే 06 (ప్రజా జ్యోతి) :** బైకును వెనకాల నుంచి రెడీమిక్స్ లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్కుడలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నాగిరెడ్డి గూడకు చెందిన అర్జున్ అనే వ్యక్తి శంషాబాద్ వైపు నుండి తన బైక్ పై నాగిరెడ్డి గూడ వెళుతుండగా మార్గమధ్యంలో శంషాబాద్ మండలం నర్కుడ గ్రామం వద్దకు రాగానే వెనకాల నుంచి రెడీమిక్స్ (%ూా 01 ణణ% 7904) లారీ వెనకాల నుంచి వచ్చి బైకును ఢీకొనడంతో బైకు నడుపుతున్న అర్జున్ (40) లారీ చక్రాల కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి, లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి మొయినాబాద్ రూరల్ అధ్యక్షునిగా చంద్రశేఖర్ రెడ్డి

**మొయినాబాద్ మే 06 (ప్రజా జ్యోతి ):** భారతీయ జనతా పార్టీ మొయినాబాద్ రూరల్ అధ్యక్షునిగా దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమితులయ్యారు. మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. చురుగ్గా పార్టీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం మొయినాబాద్ రూరల్ అధ్యక్షునిగా నియమించింది. తన పైన నమ్మకంతో పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతయంతో పని చేస్తానని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.





## సైబర్ క్రైమ్స్ డిసిపి శ్రీబాలకు ఐక్యరాజ్యసమితి మిషన్ కు ఘన వీడ్కోలు

**- సమావేశంలో పాల్గొన్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి):** సైబర్ చట్ట అమలులో ఆమె చేసిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా, సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డిసిపి బి. శ్రీబాలకు దక్షిణ సూడాన్ లోని ఐక్యరాజ్యసమితి మిషన్ కు ఒక సంవత్సరం పాటు నియామకం లభించింది. ఆమె పదవీకాలంలో, సైబర్ మోసం, ఆర్థిక మోసాలు మరియు ఆన్లైన్ వేధింపులను లక్ష్యంగా చేసుకుని అనేక కీలక కార్యకలాపాలకు ఆమె నాయకత్వం వహించారు,అదే సమయంలో విద్యార్థులు,నిపుణులు,సాధారణ ప్రజలలో సైబర్ భద్రతను ప్రోత్సహించడానికి ప్రభావవంతమైన డిజిటల్ అక్షరాస్యత ప్రచారాలను కూడా ప్రారంభించారు. ఆమె చురుకైన చొరవలు నాయకత్వం ఆమెకు జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టాయి,ఆమె డిప్యుటేషన్ తెలంగాణ పోలీసులకు దేశానికి గర్వకారణం అని అన్నారు. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపిఎస్, ఇతర సీనియర్ డిసిపిలతో కలిసి ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికి, ప్రతిష్టాత్మక అంతర్జాతీయ నియామకాన్ని అభినందించారు. ఆమె సేవ,నాయకత్వాన్ని విస్తృతంగా ప్రశంసించారు. ఈ సమావేశంలో డిసిపి క్రైమ్స్ ఎల్.సి.నాయక్, ఈవో డబ్ల్యు డిసిపి కె . ప్రసాద్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ సాయి శ్రీ, మహిళలు %డ% పిల్లల భద్రతా విభాగం (డబ్ల్యూ%డ% సిఎస్ డబ్ల్యూ) డిసిపి సృజన కర్ణం, మేడ్చల్ ఎస్ ఓ టి డిసిపి శ్రీనివాస్, మాదాపూర్ ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్, సైబర్ క్రైమ్స్ ఏడి సిపి చంద్రకాంత్,అనేక మంది సీనియర్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగాపూర్ లో రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

**షాబాద్ మే 6(ప్రజా జ్యోతి)** రక్షిత మంచినీటి పథకం దాతలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కొందుర్గు మండలం మాజీ సింగల్ విండో డైరెక్టర్ బిమిడి అశోక్ రెడ్డి దాతల సహకారం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రక్షిత మంచినీటి పథకం ఈ రోజు షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.మంచినీటి పథకం దాతలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కొందుర్గు మండలం సింగల్ విండో డైరెక్టర్ బిమిడి అశోక్ రెడ్డి అధ్వర్యంలో 6 లక్షల 30 వేలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ఈ రోజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. డిజిటల్ కార్డు తో నడిచే ఈ మంచినీటి పథకాన్ని చూసి కలెక్టర్ నారాయణ రెడ్డి దాతలను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ సరిత,తహసీల్దార్ రమేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్ జంగయ్య, ఉప సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,పత్తి బాలరాజు, రవీందర్ యాదవ్, గోపాల్ గౌడ్, ప్రభాకర్, ఇస్మాయిల్, పత్తి రమేష్, కురువ రవి, ఖాజా, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్,మరియు గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం

**కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో విఫలం**

**ఆర్థిక వ్యవస్థను అంచన వేసుకుంటూ ముందుకు తాగే వారే నిజమైన రాజకీయ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** గత పది సంవత్సరాలు కాలంలో సాఫ్ట్వేర్ రంగం గానీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ రంగంతో సహా ఏ వ్యవస్థ చూసినా పట్టిందే బంగారంగా పురోగమనంలో ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి అన్నారు. హైదరాబాదులో ఇంటి పునాదులు తీయకముందే సాఫ్ట్వేర్ ఉద్యోగులు వచ్చి పోటీపడి, కట్టుబడి ఎలా ఉన్నా, బిల్డరు అనామకుడైన 10 ఫ్లాట్లు బుక్ చేసుకొని వెళ్ళిపోయేవాళ్లు. ఆరోజు ఆర్థిక వ్యవస్థ దూకుడుగా ఉన్న కారణంగా లోన్లు ఇచ్చేవి. బ్యాంకు లోన్లు ఇవ్వాలి ఇవ్వాలి అనే టార్గెట్లు ఎక్కువగా ఉండేవి. బిల్డింగ్ కి పర్మిషన్ ఉన్నా, లేకున్నా, సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా, ప్రైవేట్ బ్యాంకులు లోన్లు ఇచ్చేవి. గత మూడు సంవత్సరాల నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంది. అమెరికా, చైనా, యూకే, రష్య లాంటి ప్రపంచాన్ని శాసించే ధనిక దేశాలు దివాలా పరిస్థితిలో ఉన్నాయి. పాకిస్తాన్ లాంటి చిన్న దేశాలు అయితే ఆర్థిక వ్యవస్థలో అడ్రస్ లేవు. ఉద్యోగులు స్థాయికి మించి అప్పులు చేసి, విలువ లెక్కించకుండా ఖర్చులు పెట్టి ఇవాళ ఇబ్బందుల్లో పడుతున్నారు. మరోవైపు ఫార్మా పరిస్థితి బాగోలేదు. ఆర్థిక వ్యవస్థ తిరుగమనం వలన ఉన్న కంపెనీల ప్రాజెక్టులన్నిరద్దు చేసుకుంటున్నారు. ప్రైవేటు వ్యవస్థలలో శాలరీలలో ఇంక్రిమెంట్లు లేక, కొత్త జాబులు లేక, ఉన్న జాబులు తీసివేస్తున్నారు. పెట్టుబడి పెట్టేవారు లేక రియల్ ఎస్టేట్ రంగం కూడా తిరోగమనంలో ఉంది. అలాగే బ్యాంకులు దివాలా పరిస్థితిలో ఉన్నాయి. బ్యాంకులు వారి వాస్తవ పరిస్థితి ఎవరికి చెప్పుకోలేక, సిబిల్ స్కోర్ ఉన్న అప్పులు అడిగిన వారికి సహకరించలేక సవా లక్ష కారణాలతో వెనక్కి పంపిస్తున్నారు.

**తెలంగాణ పరిస్థితి సిబిల్ స్కోర్ బాగున్నా బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితిలో లేవు**

తెలంగాణకు గత ప్రభుత్వం చేసిన గుదిబండ లాంటి అప్పులు కూడా ఒక కారణంగా బ్యాంకులు చూపిస్తున్నాయి. గత పది సంవత్సరాల్లో చేసిన తెలంగాణ లో అప్పులు పూర్తిగా సంక్షేమ పథకాలకే ఖర్చు పెట్టారు కాని ఆర్థికంగా రెవిన్యూ జనరేట్ అయ్యే విధంగా ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టకపోవడం ఇవాళ తెలంగాణకు తలనొప్పిగా మారింది. గత అప్పు నుంచి ఒక్క రూపాయి కూడా రెవిన్యూ జనరేట్ అవ్వడం లేదు. తెలంగాణకి గత మూడు సంవత్సరాల నుంచి కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కూడా మరో అనుమానానికి బ్యాంకులకు అవకాశం అయింది. మరో కారణం ఆర్థిక వ్యవస్థను అంచనా వేసే బ్యాంకులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పుడు లోన్లు మంజూరు చేయవు. ఇది జగమెరిగిన సత్యం. డబ్బు ఉన్నప్పుడు లాగా డబ్బు లేనప్పుడు ఉండకూడదు. ఆర్థిక వ్యవస్థ పరిస్థితి అర్థం చేసుకుంటూ ముందుకు సాగేవాడే నిజమైన ఆర్థిక బలవంతుడని గాదె శివ చౌదరి అన్నారు.

# సాగు సమస్యలపై రైతులకు అవగాహన

**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య నోడల్ అధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ సహజ వనరుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.పి వాణి పాల్గొని మాట్లాడుతూ... సాగు సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అవసరం మేరకే రసాయనాలు వినియోగించడం రసీదులు భద్రపరచడం సాగునీటిని ఆదా చేయడం పంట మార్పిడి చెట్ల పెంపకం గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం డాక్టర్ డి రజని అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఆర్టికల్చర్) మాట్లాడుతూ... వివిధ రకాల పూలు కూరగాయలు ఆయిల్ ఫామ్ సాగు విధానాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి



శంకర్ లాల్ మాట్లాడుతూ... పచ్చి రొట్టెల ఎరువుల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఏఈఓ రమ్య ఫామ్ రిజిస్ట్రీ కేంద్ర పథకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి 47 మంది రైతులు ఇద్దరు మహిళ రైతులు ప్రజాప్రతినిధులు శివ నందన్ మాజీ ఎంపిటిసి దీపక్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు కీతి గ్రీన్ హౌస్ అవగాహన సదస్సు

**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ధరలక్ష్మి మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో కీతి గ్రీన్ హౌస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ప్రోగ్రాం డైరెక్టర్ సూర్యరావు, డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్స్ స్వర్ణలత, విలాస్ రావు, హాజరయ్యారు. ఈ మేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్ చైర్మన్ ధనలక్ష్మి ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో కీతి గ్రీన్ హౌస్ ద్వారా వ్యవసాయంలో కలిగే ఉపయోగాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతి సాగులో భాగంగా రైతులకు అధిక లాభాలు చేకూర్చే వివిధ పంటలు కూరగాయలు, ఆకుకూరలు, పూల సాగులో కీతి గ్రీన్ హౌస్ ఉపయోగాలు తక్కువ కాలంలో ఎక్కువ రాబడి పొందే మార్గాలు ఆన్-సీజన్ ఆఫ్-సీజన్



పంటల గురించి అవగాహన, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ గురించి వివరాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ శోభారాణి, కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఫార్మర్ ప్రొడ్యూసర్ చైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ తో పాటు 30 మంది మహిళా రైతులు కీతి ఫార్మ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బిజెపి నూతన మండల అధ్యక్షునికి సన్మానం

**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల బిజెపి నూతన అధ్యక్షునిగా మున్నూరు శ్రీకాంత్ నియామకమయ్యారు. నూతన బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ను మంగళవారం బిజెపి జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ధార్మిక పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, నాగరాజు, ఉమాశంకర్ రెడ్డి, రుషికేశ్ గౌడ్, రాజు, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విలేకర్లపై మీ దయ ఉండాలి సర్

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ నారాయణ రెడ్డితో కొందుర్గు సీనియర్ రిపోర్టర్ వహీద్**

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**షాబాద్ మే 6(ప్రజా జ్యోతి ) :** మీ చల్లని చూపు మా కలం కార్మికులపై ఉండాలి సర్ అంటూ కొందుర్గు మండల సీనియర్ జర్నలిస్ట్ వహీద్ అంటూ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డితో అభ్యర్థించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. జర్నలిస్టు వృతిలో కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ.. ప్రజా శ్రేయస్సు కోరి పని చేస్తున్నామని.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సారధిగా నిలుస్తున్నామని.. మీలాంటి పెద్దల చూపు మా జర్నలిస్టులపై ఉండాలని కలెక్టర్ దృష్టికి తీసుకురావడం ప్రత్యేక చర్చకు వచ్చింది. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇండ్లను మంజూరు చేయడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొనడం జర్నలిస్టులపై ఎమ్మెల్యే చూపిన ప్రేమకు అద్దం పట్టింది. ఏది ఏమైనా వడ్డించేవారు మనవారైతే ఏడ కూర్చున్న మంచి భోజనమే అన్న సామెత మాదిరిగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ జర్నలిస్టులకు మొదటి నుంచి మంచి సన్నిహితంగా ఉంటూ వారి సంక్షేమం కోసం అనిత్యం కృషి చేసే సందర్భాలు చూస్తే ఈసారి పక్క జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యే అవకాశం ఉందని జర్నలిస్టులు సంబరపడుతున్నారు.

# జ్ఞాపకాలు ఎప్పుడూ మధుర స్మృతులే...!

- అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- తాళాలు, మేళాలతో టీచర్లకు సగౌరవ ఆహ్వానం
- గురువులను సన్మానించడం విద్యార్థులకు గౌరవప్రదం



**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. నంది వనపర్తి జెడ్పీ హైస్కూల్లో 2009 - 10 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి మంగళవారం నందివనపర్తి జెడ్పీ హైస్కూల్ వేదిక అయింది. సాంప్రదాయ రీతిలో తాళాలు, మేళాలు, వాయిద్యాలతో పూర్వ విద్యార్థులంతా టీచర్లను సగౌరవంగా వేదికపైకి ఆహ్వానించారు. దాదాపు 15 ఏళ్ల అనంతరం కలుసుకున్న వారందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకే చోట కలుసుకున్న వారంతా జ్ఞాపకాలు ఎప్పుడు మధురస్మృతులేనని ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేదికపై టీచర్లను ఘనంగా సన్మానించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం తమకు గౌరవప్రదమని విద్యార్థులు అన్నారు. విద్యార్థులు వీలైనంతగా సమాజాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను నిర్వహించాలని టీచర్లు ఆకాంక్షించారు. వివిధ రంగాల్లో ఉన్నతంగా స్థిరపడిన విద్యార్థులంతా పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేదికపైకి ఆహ్వానించి సన్మానించడం సంతోషంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీచర్లు సరస్వతి, గోపాల్ , ప్రతాప్ రెడ్డి, సంతోష్, ఫకృద్దీన్ ,వంశీ కృష్ణ , శేఖర్ రెడ్డి, ధనంజయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మొయినాబాద్ మే 06 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొయినాబాద్ మండల విద్యాధికారి మల్లయ్య సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా అందులో మండలంలోని అజీజ్ నగర్ కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎంపికైనట్లు మల్లయ్య మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చెందిన విద్యార్థులు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు పలు శిక్షలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా యోగ ధ్యానం, చిత్రలేఖనం, పుస్తకాలు చదివించడం, ఇండోర్ గేమ్స్, వ్యక్తిత్వ వికాసం, ఆటలు, వినయ గేయాలు, అందమైన చేతివ్రత, మరియు నిత్య ఇతర అభ్యాసన కార్యక్రమాలను ఆయన పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుల చేత నేర్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఉదయం విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ ఉచిత వేసవి శిక్షణ



శిబిరం కార్యక్రమంలో రెండు పాఠశాలలు ఎంపిక కావడం ఎంతో సంతోషకరమని విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాధికారి మల్లయ్య సూచించారు. ఈ శిబిరం ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ అమీద్, అరుణ్ కుమార్, శేఖర్ రెడ్డి, మాజీ విద్యాధికారి వెంకటయ్య తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీటు బెల్టు ధరించడం భారం కాదు భద్రత

- మహేశ్వరం జోన్ డిసిపి సునితారెడ్డి
- రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- యాచారంలో వాహనాల పరిశీలన తనిఖీలు


**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డిసూచించారు. మంగళవారం యాచారం గ్రామంలో పలు వాహనాలను తనిఖీ చేసి వాహనదారులతో సంభాషించి పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం భారం కాదని హెల్మెట్ భద్రత అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే పర్యావసనాలతో కుటుంబాలలో పెద్ద దిక్కును కోల్పోతున్నారని అన్నారు. ఈ క్రమంలో వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రధానంగా యువత మదక ద్రవ్యాలకు లోనై అర్థంతరంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో వాహనదారులు విధిగా అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించడం వల్లే సురక్షిత గమ్యానికి చేరుకోవచ్చని సూచించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో యాచారం మండలం మాల్ గ్రామ పంచాయతీలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు అయ్యాయి. మంజూరైన చెక్కులను మంగళవారం మాల్ గ్రామంలో మాజీ సర్పంచ్ పడకండి కవిత శేఖర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిక్కి రాజారెడ్డి లబ్దిదారులు అయినటువంటి బాదం అలివేలు, ఆందోజు రామాచారికి అందజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వ అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ జాంగీర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాస బాలరాజు,ఉపసర్పంచ్ గెనమోని గోపాల్,మాల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే06: జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన వేసవి శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడారు. శిబిరంలో ఉపాధ్యాయులు ఏమేమి నేర్పిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే విద్యార్థులకు యోగా తో పాటు ఆంగ్లం, గణితము, భౌతిక శాస్త్రంపై మంచి పట్టు వచ్చేలా తర్ఫీదు ఇవ్వాలని అక్కడి ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి ఉత్తీర్ణత సాధించి పదో తరగతి కి వెళ్లే విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో సామర్థ్యాన్ని పెంచేలా ఇప్పటి నుంచే శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచాలన్నారు. శిబిరంలో రోజూ వారీగా ఏ ఏ అంశాలలో శిక్షణ ఇచ్చారనే విషయాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ఈ 15 రోజుల పాటు క్రమం తప్పకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె సూచించారు.

## మద్దూర్ ప్రాథమిక పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి : మే06: నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ మరియు మద్దూర్ వాలీ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ను జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి రమణ పిఈటీ చే ప్రారంభించారు. అలాగే శిక్షణకు కావలసిన ఆట వస్తువులను క్రీడాకారులకు అందజేశారు. ఈ యొక్క శిక్షణ శిబిరంలో మద్దూరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు భాస్కర్, ఫయాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, వివిధ పాఠశాల విద్యార్థులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## మద్దెలబండ గ్రామంలో యువతి పిన్నిక అనిత ఉరేసుకొని ఆత్మహత్య

గద్వాల మే 06(ప్రజాజ్యోతి ప్రతినిధి): మద్దెలబండ గ్రామానికి చెందిన అనిత అనే యువతి (24) జీవనోపాధి కోసం భార్యభర్తలు గత మూడు నెలలుగా మద్దెల మండలంలోని మద్దెలబండ గ్రామానికి వచ్చి, అక్కడ జూస్ సెంటర్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అనితకు పెళ్లయిన భర్త హరికృష్ణ మద్యంకు బానిసై తరచూ అనితపై అనుమానంతో వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ వేధింపులతో మనోవ్యధకు గురైన అనిత సోమవారం ఉదయం తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం అనిత బంధువులు నెల్లూరు నుండి చేరుకొని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి పరీక్ష అనంతరం అనిత తల్లికి (వెంగమ్మకు) అప్పగించారు. తల్లి వెంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6 : భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మూసాపేట్ మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం నాడు జానంపేట గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేముల గ్రామం రైతు వేదికలో ఆమె అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ దరఖాస్తుల స్వీకరణ హెల్ప్ డెస్క్ తదితర వాటిని పరిశీలించి రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ భూభారతి విధివిధానాల గురించి చట్టంలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ సదస్సులలో ఉచితంగా నిర్ణీత దరఖాస్తు ఫారం లు అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారం ను నింపి అధికారులకు ఇవ్వాలని తెలిపారు. ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు భూభారతి చట్టం ప్రకారం సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని సూచించారు. ప్రస్తుతం పైలట్ ప్రతిపాదికన మూసాపేట మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు తాసిల్దార్ రాజు ఇతర అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే06:నారాయణపేట జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (%చీవీఉూ%) అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ మిషన్ ప్రధాన ఉద్దేశ్యం దేశీయంగా తినదగిన నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ.... దమద్దూరు, దామరగిద్ద, మక్తల్ మండలాల్లో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల (%ఖీూం%) సహకారంతో సుమారు 1500 హెక్టార్లలో (పల్లీ) వేరుశెనగ సాగును ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్దేశంతో రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా, ఉత్పాదకత పెంపునకు శిక్షణా కార్యక్రమాలు, కృషి విజ్ఞాన కేంద్రాల (%ఖఎఖం%) ద్వారా ఫార్మర్ ఫీల్డ్ స్కూల్స్ నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే మైక్రో ఇరిగేషన్ (స్ప్రింక్లర్లు) ఏర్పాటు కోసం ఉద్యానవన శాఖ సహకారం అవసరమని, అలాగే ఆయిల్ ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (%ఎాణవీ%) మద్దతు ఇవ్వాలని జాన్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, నారాయణపేట వ్యవసాయ అధికారులు, మద్దూరు, దామరగిద్ద, మక్తల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఎఫ్ పీ వో ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్మాయికి బెస్ట్ క్యాండిడేట్ అవార్డు



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6: ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న అమ్మాయికి మంగళవారం నాడు ఎన్సిసి విభాగంలో సి డబ్ల్యు ఎస్ నిర్వహించిన బెస్ట్ క్యాండిడేట్ కాంపిటీషన్లో మహబూబ్ నగర్ కు చెందిన ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని సీనియర్ అండర్ ఆఫీసర్ కర్నికోటి సౌమ్య తన ప్రతిభతో రెండో బెస్ట్ క్యాండిడేట్ గా ఎన్నికయింది హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ ప్రశాంత్ కుమార్ ఎనిమిదవ తెలంగాణ బెటాలియన్ కమాండర్ కల్నల్ ఎస్కే సింగ్ సౌమ్య కి బెస్ట్ క్యాండిడేట్గా అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని ఎన్టీఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సౌమ్యని ప్రత్యేకంగా అభినందించారు. తను ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇంకా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలుపుతూ కళాశాల అధ్యాపక బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ. అమీనా ముంతాజ్. ఎన్సిసి సి ఓ టి సిహెచ్ రవళి. కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## ఉచిత కరాటే శిక్షణకు అనూహ్య స్పందన.

నాగర్ కర్నూల్, మే 06 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ బాలుర హై స్కూల్ గ్రౌండ్ లో మే 1వ నుంచి 31వ వరకు అమ్మాయిలకు నిర్వహించే ఉచిత కరాటే శిక్షణ శిబిరం లో సుమారు 20 మంది అమ్మాయిలు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరాటే మాస్టర్ స్వాతి రవి మాట్లాడుతూ అమ్మాయిలు తనకు తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్, పంచ్ పవన్, కిక్స్, బ్లాక్స్, ఫిట్నెస్ పై అమ్మాయిలకు శిక్షణ ఇవ్వబడుతుందని మాస్టర్ స్వాతి రవి అన్నారు. ఆసక్తి గలవారు ఈ కింది నెంబర్లకు సంప్రదించాలన్నారు. 9703047933 -9966979309.





## రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లది కీలకపాత్ర:ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే06** రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లది కీలకపాత్ర ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. మంగళవారం నారాయణపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎల్. డి.ఎం డి.బి.సి.డి.ఓ డి.ఎం.డబ్ల్యూఓ.ఎం.సి ఎంపీడీవోలతో కలిసి జే. ఎం ఎల్.బి. సి సమావేశానికి హాజరయ్యారు.రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలను వివరించారు. బ్యాంక్ నిబంధనల ప్రకారం అభ్యర్థుల అర్హతను ధృవీకరించే డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేయాలని, ఒక వారంలోపు తాత్కాలిక అర్హత గల అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని, తదుపరి ప్రక్రియ కోసం ప్రతిరోజూ సంబంధిత ఎంపీడీవోలకు అందించాలని బ్యాంక్ మేనేజర్‌లను కోరడం జరిగింది.

## బొడ్రాయి నాభి శిల కి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

**నాగర్ కర్నూల్ మే 6 ( ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలో నూతనంగా బొడ్రాయి (నాబి శీల )గుణం ప్రతిష్ట అనంతరం మంగళవారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ అమల దంపతులు హాజరై, అభిషేకం నిర్వహించారు, అదేవిధంగా పోచమ్మ అమ్మవారికి బోనం నైవిద్యాలు సమర్పించి ఎంతో భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ బొడ్రాయి పూనం ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించడంఅభినందనీయమన్నారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు జెడ్పిటిసి రాంబాబు నాయక్ వైస్ ఎంపీపీ వరుణ్ కుమార్ శంకర్ మాదిగ కుతుబోద్దిన్, రహమతుల్ల, ఖాజా, చందు తదితరులు ఉన్నారు




# చైల్డ్ లేబర్ చైల్డ్ మ్యారేజ్ పై విద్యార్థులకు బాలలకు అవగాహన సదస్సు,

### జిల్లా న్యాయ సేవ అధికార సమస్త కార్యదర్శి డి. ఇందిరా.




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6 హ** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి డి. ఇందిరా. మంగళవారం నాడు ఐటిఐ బాలికల కళాశాలలో మహబూబ్ నగర్ లో ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ చిల్డ్రన్స్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీస్ చిల్డ్రన్ స్కీం 2004 ఆపై నా న్యాయ సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చైల్డ్ లేబర్ చైల్డ్ మ్యారేజ్ పై బాలల హక్కుల వారి బాధ్యత విషయాలపై ఆమె వివరించారు. లీగల్ సర్వీసెస్ ఆక్ట్ సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ వర్క్ ప్లేస్ ఆక్ట్(2013) గురించి తెలిపారు. ఈ చట్టం 03/ 09/2012 పార్లమెంట్ లో ప్రవేశ పెట్టడం జరిగిందని తేదీ:26.02.2013 నాడు బిల్లు ఆమోదం పొందిందని వారు తెలిపారు. మహిళా పని చేయు కార్యాలయంలో వారిపై లైంగిక వేధింపులు రక్షణ ఒక చట్టం కల్పించేది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్14.15. ప్రకారం లైంగిక వేధింపు అనేది శ్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుందని వారు తెలిపారు. ప్రతి కార్యక్రమంలో 10 లేదా అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగాలతో ఉన్న ప్రతి పని ప్రదేశం ఒక అంతర్గత ఫిర్యాదులు కమిటీని ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. లైంగిక వేధింపుల యూఎస్ 354 ఐపీసీ నీ ఇప్పుడు కొత్త చట్టం బి ఎం ఎస్ గా మార్చబడింది సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ హూ మెన్ ఎట్ వర్క్ ప్లేస్ పై అవగాహన కల్పించారు. మహిళలు ఎక్కడికైనా వెళ్లిన పనిచేసుకోవాలన్న భద్రతా లేకుండా పోతుందని మహిళలు ఏమైనా సమస్యలు వచ్చినా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవచ్చునని ఆమె తెలిపారు. లీగల్ సర్వీస్ ఆక్ట్ ప్రకారం ఏమైనా సమస్యలు ఉంటే లోక్ అదాలత్ ను సంప్రదించగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్ ఎస్

## ఇంటర్ విద్యార్థులను 10వ తరగతి విద్యార్థులను సన్మానించిన పూడూరు గ్రామ పెద్దలు



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 06:** జోగులంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామంలో గ్రామ పెద్దలు ఇంటర్ విద్యార్థులను10 వ తరగతి విద్యార్థులను 05 తారీకున రాత్రి ఎనిమిది గంటల సమయంలో పూడూర్ బస్టాండ్ ఆవరణంలో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థుల్లో 10 వ తరగతి విద్యార్థులు మీ ఉపాధ్యాయులు బోధించినటువంటి పాఠాలను సక్రమంగా విని శ్రద్ధతోవినియోగించుకోవడంతో మంచి మార్కులతో పాస్ కావడం జరిగింది. అదేవిధంగా పై చదువుల్లో కూడా మీ భవిష్యత్తు ఉన్నతమైన స్థానంలో ఉండాలంటే ఇలాగనే ఇది మొదటి మెట్టుగా భావించి ఇంకా అనేకమైనటువంటి మెట్లు అంటే మీ విజయాలకు సూచన మేటు,ఏదైనా కష్టపడితే తప్ప విజయాలు రావు అదేవిధంగా మీరందరూ కూడా ఈ విధంగా పాస్ కావడం సంతోషకరం ముందు భవిష్యత్తు కాలంలో మీరు ఉన్నతమైన స్థానంలో నిలబడితే మీ కుటుంబాలు మీ తల్లిదండ్రులు కూడా సంతోష పరుస్తారు అదేవిధంగా మీ గురువులు కూడా సంతోషపడతారు వారితో పాటు గ్రామనికి మంచిపేరు వస్తది,మేము సంతోష పడతాం కాబట్టి మరి ఇంకా ఉన్నతమైన స్థానంలోకి వెళ్లాలని మేము మనసారా హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్తును సూచనగా వారికి తెలపడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు లైన్మెన్ హుస్సేన్, ఆనందరావు, బీసన్న,అచ్చన్న గౌడు, తిమ్మప్ప గౌడు, వెంకటనారాయణ,రమేష్,హుస్సేన్,జై రెడ్డి, దావీదు,బీసన్న,కుమార్, గ్రామస్తులు తదితరులు కాల్ పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే06:** అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని కొత్తపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా ఇల్లు ఉన్న వారికి మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రము ఎంతో గొప్పగా చెప్పుకోవడం మేము ఆర్ గారంటీలను అమలు చేస్తున్నాం అంటున్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన ఎద్దేవా చేశారు. కొత్తపల్లి మండలంలో ఎంత మంది నిరుపేదలకు ఇల్లు ఇచ్చారు మీరే చూపించండి అని ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అంటూ మాట్లాడడం అది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ కు ఎంతో అభివృద్ధి చేస్తారని అందరూ ఎదురుచూస్తున్నారు కానీ ఆయన ఏమి చేసే పరిస్థితుల్లో లేరని తెలుస్తుంది. కొడంగల్ని అభివృద్ధి చేస్తే ప్రతి ఒక్కరు సంతోషపడతారు ఇప్పటికే రెండు సంవత్సరాలు కావస్తుంది ముఖ్యమంత్రి అయ్యి ఎటువంటి అభివృద్ధి కాలేదు అన్నారు.కొత్తపల్లి మండలంలో ప్రతిరోజు దర్జాగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు. అధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారు తప్పితే ఏమి చేయటం లేదని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి , గోకుల్ నగర్ సుల్తాన్ , కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ రాజు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# జర్నలిస్టు భూమినే ఆక్రమించుకున్న ఓ వ్యక్తి

-పోలీసులను ఆశ్రయించిన కుటుంబం

-పోలీసుల జోక్యంతో సర్వేకు దరఖాస్తు

**తాండూర్ మే 6ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలానికి చెందిన ఓ జర్నలిస్టు వ్యవసాయ భూమిని ఆక్రమించుకునేందుకు తాండూరు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రయత్నించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న సదరు జర్నలిస్టు కొంపల్లి రమేష్ తన తల్లి అయినా కొంపల్లి భీమమ్మ భర్త బసప్పకు చెందిన భూమి సర్వేనెంబర్1/అ2 లో 1.04 ఎకరా నాలుగు గుంటల భూమి ఉంది. గౌతపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని గోపన్ పల్లి వద్ద ఉన్న భూమికి హద్దులుగా ఏర్పాటుచేసిన సిమెంట్ కడ్డీలను సైతం దౌర్జన్యంగా పలగొట్టాడని గత నెల మార్చి 25న కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇలా జరగడంతో ప్రభుత్వ సర్వేర్ చేత కొలతలు చేసినందుకు దరఖాస్తు చేసినట్లు చెప్పారు. దీంతో గత నెల ఏప్రిల్ 30న ప్రభుత్వ సర్వేయర్ మహేష్ అందరి సమక్షంలో సర్వే నిర్వహించడం కోసం వెళ్లాడని చెప్పారు. టీ పాన్ అందుబాటులో లేని కారణంగా భూమి కొలతలను తీయడం సాధ్యం కాదని వాయిదా వేసినట్లు చెప్పారు. దీంతో స్పందించిన కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఇరువురిని మాట్లాడి ఎవరి భూమి హద్దులలో వారు ఉండాలని సూచించినట్లు చెప్పారు. అంతేకానీ హద్దులు మీరి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని కదీర్ ఉసేన్ ను హెచ్చరించారు. ఎస్సై చెప్పిన మాటలను సైతం బేఖాదర్ చేసిన ఖదీర్ హుస్సేన్ మరోసారి సిమెంట్ కడ్డీలను పగలగొట్టడంతో సదరు ఈనాడు విలేఖరి రమేష్ మరోసారి ఆదివారం రోజున కరన్ కోట్ పోలీసులను ఆశ్రయించానని చెప్పారు.

## బాల్యవివాహాలు ప్రోత్సహించి బలి కావొద్దు

**తాండూర్ మే 6 ప్రజా జ్యోతి:** కళ్ళ ముందర ఆడపిల్లలు కనిపిస్తే చాలు పెళ్లిళ్లు చేసేద్దాం అనే మాయ మాటలను నమ్మి బాల్యవివాహాలను ప్రోత్సహించి బలి కావొద్దని తాండూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసీడీపీఓ శ్రీలక్ష్మి తల్లిదండ్రులతో పాటు పెళ్లిళ్లు చేసేద్దామని ప్రోత్స హించే వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2006 బాల్య వివాహ చట్టం ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు పూర్తికాకుండా మగవారికి 21 సంవత్సరాలు పూర్తి నిండనిదే వివాహాలు చేసేందుకు ప్రయత్నిం చవద్దని హెచ్చరించారు. అలా చేయడం వలన బాల్య వివాహ నిర్మూలన చట్టం ప్రకారం ఇరు కుటుంబాల సభ్యులతోపాటు పెండ్లిలను ప్రోత్సహించిన పాల్గొన్న వారందరూ కూడా చట్టానికి లోబడి శిక్ష పొందవలసి వస్తుందని చెప్పారు. అంతేకాకుండా వివాహాలు చేసేందుకు ఏర్పాటుచేసిన ఫంక్షన్ హాల్ యాజమాన్యంతో పాటు వీడియో గ్రాఫర్, వంట చేసిన వారు, క్యాటరింగ్ కు సహకరించిన వ్యక్తులు, పెళ్లిళ్లు కుదిరించిన వ్యక్తులు, హిందూ ముస్లిం క్రిస్టియన్ వివాహాలు జరిపించే పురోహితులు, పాస్టర్లు, ముస్లిం పెండ్లిలు నిర్వహించే ఖ్వాజిస్ , బ్యాండ్ బాజా, పెళ్లి కార్డులు ముదిరించినవారు అందరూ కూడా శిక్షకు అర్హులు అవుతారని హెచ్చరించారు.

# ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి.

**మెదక్ (ప్రజాజ్యోతి), 06** మే జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీరు ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తూ సమృద్ధిగా త్రాగు నీటి సరఫరా చేయాలనీ ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు.మంగళవారం చిలిపి చెడు మండలం చిట్కుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సర్వే మరియు గ్రామాలలో మంచినీటి ఎద్దడి సంబంధిత వాటిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా ఇందిరమ్మ గృహ సర్వేపై లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడారు నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. వేసవికాలంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు మిషన్ భగీరథ అధికారులు మండల పరిషత్ జిల్లా పరిషత్ పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంచాలకులు సూచించారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న



అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని , నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే వ్యవస్థను ప్రైవేటీకరిస్తే ఊరుకోం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

**తాండూరు మే 6 ప్రజా జ్యోతి :** భారతీయ రైల్వే వ్యవస్థను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరించడం చేస్తే ఊరుకునేది లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం రోజు సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైల్వే వ్యవస్థను ప్రైవేటీకరించే( ప్రైవేట్ కు అప్పగించే) నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. తాండూరు రైల్వే స్టేషన్ ఎదుట సీఐటీయూ సమక్షంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రైల్వేను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనలను విరమించుకొని ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు.



అలాగే పేద మధ్యతరగతి ప్రజలు ప్రయాణించే సాధారణ భోగీల సంఖ్యను కూడ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, సిఐటియు నాయకులు సురేష్,సంజీవ్, ఆంజయ్య ,దానియేలు,బాలస్వామి,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందేలా జాబితాను రూపొందించాలి



- గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్

**వికారాబాద్ ప్రతినిధి, మే 06(ప్రజా జ్యోతి):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా జాబితాలను రూపొందించాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, ధ్రువీకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ధ్రువీకరణ గెజిటెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ గౌతం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు అర్హులైన పేదలకు చెందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి కుటుంబాల స్థితిగతులను పరిశీలించి పారదర్శకంగా జాబితాలను రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపిక ప్రక్రియను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జాబితాల ధ్రువీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పి డి క్రిష్ణయ్య, డీఆర్ డిఓ శ్రీనివాస్, డీఎస్ హెచ్ఓ సత్తార్, హౌసింగ్ డిఇ, ఎఇ లు పాల్గొన్నారు.

